

ఆటో షో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్‌రావు, 60వ డివిజన్ కార్పొరేటర్ వాల రమణారావు, నమస్తే తెలంగాణ బీఎం, బ్యూరో ఇన్‌చార్జి కే ప్రకాశ్‌రావు



ఆటో షోలో ఏర్పాటు చేసిన ఆదర్శ ఆటోమోటివ్స్‌లో కొనుగోలు చేసిన మారుతి షిఫ్ట్ కారుతో బండి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు



# ఆటో షో.. సూపర్

## మొదటి రోజు విశేష స్పందన

- కరీంనగర్ సర్కస్ గ్రౌండ్‌లో అట్టహాసంగా వెహికిల్స్ ఎక్స్‌పో
- 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో ఏర్పాటు
- ప్రారంభించిన మేయర్ సునీల్‌రావు
- ఆకర్షించిన ప్రముఖ కంపెనీల కార్లు, బైక్‌లు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు
- కొనుగోలు కోసం బుకింగ్స్
- నేటి రాత్రి వరకు కార్యక్రమం
- అందరికీ ఉచిత ప్రవేశం



సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న చిన్నారి అక్షర



### ఆధునిక ఫీచర్లకు ఆదరణ



ఈ రోజు ల్లో ప్రతి ఒక్కరికీ వాహనాల అవసరమున్నది. మారుతున్న సమాజంలో ఆధునిక ఫీచర్లతో వస్తున్న వాహనాలకు ఆదరణ ఎక్కువగా ఉంటున్నది. వివిధ కంపెనీల వాహనాలన్నింటినీ ఒకే వేదిక పైకి తెచ్చి ఆటో షో నిర్వహించడంతో ఎంతో అభినందనీయం. షోరూంలు తిరిగి వివరాలను సేకరించలేని వారికి ఈ ఆటో షో ఎంతో ఉపయోగపడుతుంది. ఒకే చోట వాహనాల వివరాలు తెలుసుకునే అవకాశముంటుంది. ఇక్కడ అన్నివర్గాలకు అనువుగా వాహనాలను అందుబాటులో ఉన్నాయి. 'నమస్తే తెలంగాణ' కల్పించిన ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలి.

**- సీహెచ్ రాజేశ్వర్‌రావు, కరీంనగర్ డెయిరీ చైర్మన్**

### ఒకే వేదికపై అన్ని వాహనాలు



'నమస్తే తెలంగాణ' నిర్వహిస్తున్న ఆటో షోలో 20కి పైగా కంపెనీలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. ఇలాంటి ఆటో షోల వల్ల వివిధ కంపెనీలకు చెందిన వాహనాల గురించి ఒకే చోట తెలుసుకోవచ్చు. తమ అవసరాలకు అనువుగా ఉండే వాహనాల వివరాలను పొందవచ్చు. వీటితో పాటు రుణాలు అందించే బ్యాంకులు సైతం అందుబాటులో ఉన్నాయి. దీని వల్ల రుణాలు సమాచారం కూడా తీసుకోవచ్చు. ఈ షోకు వచ్చిన వాహన కంపెనీలకు మంచి స్పందన రావాలి.

**- వాల రమణారావు, కార్పొరేటర్**



కారును పరిశీలిస్తున్న టీఎన్‌జీవోస్ నాయకులు



మారుతి న్యూ మోడల్ డిజైర్ కారును ఆవిష్కరించిన మేయర్ సునీల్‌రావు



కరీంనగర్ కార్పొరేషన్/ కమాన్‌చౌరస్తా, నవంబర్ 30 : కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెగా ఆటో షో అట్టహాసంగా ప్రారంభమైంది. రెండు రోజుల ఈ ఎక్స్‌పో మొదటి రోజు అదిరిపోయింది. 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే (సర్కస్‌గ్రౌండ్) మైదానం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్‌రావు, 60వ డివిజన్ కార్పొరేటర్ వాల రమణారావు, నమస్తే తెలంగాణ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కే ప్రకాశ్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్టాళ్లను పరిశీలించి, వాహనాల మోడళ్ల గురించి తెలుసుకున్నారు. అలాగే సరికొత్తగా వచ్చిన మారుతి డిజైర్ ఆరు ఎయిర్ బ్యాగుల కారును ఆవిష్కరించారు. అనంతరం మేయర్ డ్రైవింగ్ సీట్‌లో కూర్చొని పరిశీలించారు. ఆ తర్వాత యమహా, ఎస్ఎస్ ఈకో ఎలక్ట్రిక్ బైక్‌లు డ్రైవ్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ షోలో మొత్తం 20 కంపెనీలకు పైగా స్టాళ్లను ఏర్పాటు చేసి వాహనాలను ప్రదర్శించగా.. సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. తమకు అనువైన కార్లు, బైక్‌ల వివరాలు సేకరించారు. నయా మోడళ్లు, అందులోని ఫీచర్లపై ఆరా తీశారు. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కల్పించే రుణ సదుపాయం గురించి తెలుసుకున్నారు. పలువురు వాహనాలను టెస్ట్ రైడ్ చేశారు. తమ ఆసక్తి మేరకు కొందరు బుకింగ్స్ కూడా చేశారు. మొదటి రోజు స్పందనను చూసి కంపెనీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ షోలో నమస్తే తెలంగాణ కరీంనగర్ యాడ్స్ మేనేజర్ రేణ మల్లయ్య, కరీంనగర్, ఆదిలాబాద్ ఎడిషన్ ఇన్‌చార్జిలు ఐ సుభాష్, వీ సంపత్, స్టాఫర్ దొంత వెంకటస్వామి, ఫొటోగ్రాఫర్ బాలకిషన్‌రావు, హెచ్ఆర్ శ్రీలత, యాడ్స్ సిబ్బంది శ్రీధర్, కనుకయ్య, రాజు, నమస్తే తెలంగాణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు రాత్రి ముగింపు

ఆటో ఎక్స్‌పోకు మొదటి రోజు విశేష స్పందన వచ్చింది. సందర్శకులతో రాత్రి 9 గంటల వరకు సర్కస్ గ్రౌండ్ సందడిగా మారింది. రెండో రోజు ఆదివారం కూడా వాహనాల ప్రదర్శన ఉండనున్నది. ఉదయం 9గంటల నుంచి రాత్రి 8గంటల వరకు కొనసాగనున్నది.

### ఆటో షో ఏర్పాటు అభినందనీయం

కరీంనగర్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నది. ఇక్కడి ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా పెరిగింది. దీంతో అనేక నూతన కార్లు, బైక్‌లు మార్కెట్‌లోకి వస్తున్నాయి. కరీంనగర్ ప్రజలకు అందుబాటులో ఉండేలా 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో ఆటో షో ఏర్పాటు చేయడం అభినందనీయం. వివిధ కంపెనీల కార్లు, బైక్‌లను ఒకే వేదికపైకి తేవడం చాలా మంచి విషయం. ఇందులో ఈవీ వాహనాలతోపాటు వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయి. నగర వాసులకు ఇది మంచి అవకాశం. ఈ ప్రదర్శనను తిలకించి, వారి అవసరాలకు తగిన వాహనాలకు ఎంచుకోవచ్చు. నచ్చిన వాహనం బుక్ చేసుకోవచ్చు. అలాగే, లోన్లు అందించే బ్యాంకులు కూడా అందుబాటులో ఉన్నాయి. అవసరమనుకుంటే ఇక్కడే రుణం తీసుకోవచ్చు.

**- వై సునీల్ రావు, కరీంనగర్ మేయర్**

### ఎర్లీగా బుక్ చేసుకున్న

మాది ఖమ్మం. మా అబ్బాయి కరీంనగర్‌లో ఉంటున్నాడు. నమస్తే తెలంగాణ ఆటో షో ఏర్పాటు చేసిన విషయం తెలిసి నాకు ఫోన్ చేశాడు. నేను ఇక్కడికి వచ్చి స్టాళ్లను పరిశీలించా. కొత్త మోడల్ కార్లు, ఫీచర్ల గురించి తెలుసుకున్నా. ఆదర్శ ఆటోమేటివ్స్‌లో ఎర్లీగా బుక్ చేసుకున్నా. చాలా ఈజీగా అయిపోయింది. ఇలా అన్ని రకాల కంపెనీలకు సంబంధించిన కార్లను ఒకే చోట ప్రదర్శనకు ఉంచడం చాలా సంతోషం. ఇలాంటి ఆటోషోలతో వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

**- తిరుపతి రెడ్డి (ఖమ్మం)**



నృత్యం చేస్తున్న బ్లూమెన్ రామకృష్ణ బృందం చిన్నారులు



మిమిక్రీ చేస్తున్న అబ్దుల్ కలాం



టెస్ట్ రైడ్ చేస్తున్న మహిళ

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ఆటో షోలో భాగంగా సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సందర్శకులు చిన్నారుల నృత్యాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారి అక్షర, బ్లూమెన్ డ్యాన్స్, జుంబా ఫిట్‌నెస్ స్టూడియో జుంబా అఫిషియల్ ట్రైనర్, కొరియోగ్రాఫర్ ఎస్ రామకృష్ణ బృందం, సంగీత నృత్య కళాకారుడు సంగెం రాధాకృష్ణ బృందం ప్రదర్శనలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. కళాకారుడు అబ్దుల్ కలాం చేసిన మిమిక్రీ ఆకట్టుకున్నది.



నృత్యం చేస్తున్న సంగెం రాధాకృష్ణ బృందం చిన్నారులు



తిరుపతిరెడ్డికి ఎర్లీగా బుకింగ్ పత్రాలను అందజేస్తున్న ఆదర్శ ఆటోమోటివ్స్ ఏజీఎం రహమాన్



కారులో కూర్చొని ఫీచర్లను తెలుసుకుంటున్న సందర్శకుడు



ఎస్ఎస్ ఈకో ఎలక్ట్రిక్ బైక్‌లను పరిశీలిస్తున్న సందర్శకులు




యూనియన్ బ్యాంకు స్టాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు



కారు వివరాలను సందర్శకులకు వివరిస్తున్న ప్రతినిధులు



గిఫ్ట్ కూపన్ బాక్స్‌లో కూపన్ వేస్తున్న సందర్శకుడు



కరీంనగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే (సర్కస్ గ్రౌండ్)లో ఆటో షోకు తరలివచ్చిన సందర్శకులు

### కొత్త డిజైర్‌కు మంచి గిరాకీ



ఆదర్శ ఆటోమేటివ్స్ ఆధ్వర్యంలో మంచి అమ్మకాలు ఉన్నాయి. మార్కెట్‌లోకి కొత్తగా వచ్చిన డిజైర్ కారుకు మంచి ఆదరణ ఉన్నది. తక్కువ ఆన్‌రోడ్డు ప్రైజ్‌కు ప్రీమియం సెగ్మెంట్‌లో వాహనం వస్తుండడంతో వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ కారు ఆన్‌రోడ్‌లో 25 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుండడం, జడ్ సిరీస్‌లో అందుబాటులో ఉండడంతో చాలా మంది ఇష్టపడుతున్నారు. ఆటోషోలో మా వాహనాలకు మంచి ఆదరణ ఉన్నది. కొన్ని వాహనాలు బుక్ అయ్యాయి.

**- రహమాన్, ఏజీఎం (ఆదర్శ ఆటోమోటివ్స్)**

### సిట్రాన్ వెహికిల్స్ ఆకట్టుకుంటున్నాయి



ఫ్రెంచ్ టెక్నాలజీతో భారత్‌లో తయారైన సిట్రాన్ వెహికిల్స్ ఆటో షోలో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం మా వద్ద నాలుగు వేరియెంట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఈవీ కూడా ఉన్నది. కరీంనగర్ మార్కెట్‌కు ఈ వాహనాలు కొత్తే అయినా ఆసక్తి చూపుతున్నారు. 'నమస్తే తెలంగాణ' ఆటో షో ద్వారా ప్రజల చెంతకు మా వాహనాలకు చేరడం ఆనందంగా ఉన్నది.

**- రవికిరణ్, సిట్రాన్ బీజేఆర్ ఆటోమేటివ్స్**

### సెల్‌టాస్ కార్ల అమ్మకాలు పెరిగాయి



కియా కార్ల విక్రయాలు బాగా పెరుగుతున్నాయి. సెల్‌టాస్ కార్లు పెద్ద సంఖ్యలో అమ్ముడవుతున్నాయి. మిడ్ ఎస్‌ఈవీలలో చాలా విలాసవంతంగా ప్రయాణం చేసే కార్లలో వీటికి మంచి గుర్తింపు ఉన్నది. వీటి అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ ఆటో షో ద్వారా మా వాహనాల గురించి చాలా మంది తెలుసుకున్నారు. బుకింగ్స్ వస్తాయనే నమ్మకం ఉన్నది.

**- ఖాన్, ఏఎస్ఎం (మాలిక్ కియా)**

### ఆటో షోలో ప్రత్యేక డిస్కౌంట్



ఆటో షోలో సుజుకీ వాహనాలు కొనేవారికి ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాం. ప్రస్తుతం జీపీఎస్ సిస్టంతోపాటు బీఎస్ 6 వాహనాలపై దాదాపు రూ.20 వేల వరకు డిస్కౌంట్‌తో అమ్మకాలు చేస్తున్నాం. రూ.15 వేలు డౌన్ పేమెంట్ చెల్లించి బైక్‌లు, రూ.6 వేలు డౌన్ పేమెంట్ చెల్లించి స్కూటీలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ ఆఫర్లు ఆటో షోతోపాటు షోరూంలో కూడా అందుబాటులో ఉంచేలా చూస్తాం. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**- శివ కుమార్, మేనేజర్ (హీరా సుజుకీ)**

### నమస్తే తెలంగాణకు ధన్యవాదాలు



ఆటో ఎక్స్‌షోలో మా కంపెనీ పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇంత మంచి అవకాశం కల్పించిన 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే'కు మా కృతజ్ఞతలు. ఈ షోలో మా స్టాల్‌కు మంచి ఆదరణ వచ్చింది. కంపెనీకి ఉన్న ప్రాముఖ్యతతో చాలా మంది స్టాళ్లను సందర్శించారు. స్పోర్ట్స్ సెగ్మెంట్‌లో కొత్త వాహనాలు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. అందులో రూ.లక్ష నుంచి రూ.2.6 లక్షల వరకు వాహనాలు దొరుకుతున్నాయి. ఆర్15 మోడల్ క్రేజ్ ఇంకా తగ్గలేదు. ఆ వాహనం కొత్త లుక్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నది.

**- నాగేందర్, మేనేజర్, యమహా వల్లభ మోటార్స్**

### ఇలాంటి వేదికలు మరిన్ని రావాలి



ఒకే దగ్గర అన్నిరకాల కంపెనీల వాహనాలను చేర్చడం మంచి ఆలోచన. ఇలాంటి వేదికలు జిల్లా కేంద్రంలో మరిన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. సుమారు 45 నుంచి 50 మంది నగరవాసులు మా స్టాల్‌ను సందర్శించి మా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను తిలకించారు. మా దగ్గర కేవలం రూ.21వేలతో వాహనం బుక్ చేసుకుంటే 90 వేల వాహనం 65 వేలకే అందిస్తున్నాం. మా వద్ద మొత్తం ఆరు మోడల్స్‌లో వాహనాలు అందుబాటులో ఉన్నాయి.

**- వేణుగోపాల్ రెడ్డి గూటం, ఎస్ఎస్ ఎకో మోటర్స్**

### ఆటో షోకు ప్రత్యేక ఆదరణ



అన్ని రకాల కంపెనీలను ఒకే వేదిక పైకి చేర్చి వినియోగదారులకు మరింత సౌకర్యం కల్పించడం సంతోషకరం. ఒకే దగ్గర అన్ని రకాల వాహనాలు, రుణ సదుపాయం కల్పించేందుకు సైతం బ్యాంకులు స్టాళ్లను ఏర్పాటు చేయడం వినియోగదారులకు ప్రయోజనకరం. తొలిరోజు ప్రదర్శనలో నగరవాసులు మంచి ఆసక్తి చూపారు. మార్కెట్‌లో హోండా ఎలివేట్, అమేజ్‌కు మంచి ఆదరణ ఉన్నది. పెద్ద సంఖ్యలో సందర్శకులు ఈ వాహనాల గురించి అడిగి తెలుసుకున్నారు. బుకింగ్స్‌కు మంచి అవకాశమున్నది.

**- శ్రీనివాస్, గ్రీన్ హోండా**

### నెక్సా వాహనాలకు మంచి గుర్తింపు

నెక్సా వాహనాలకు మార్కెట్‌లో ప్రీమియం మంచి గుర్తింపు ఉన్నది. ఈ వాహనాల కొనుగోలుకు వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. రెండేళ్లలో దాదాపు రెండు లక్షలకుపైగా వాహనాలు మన దేశంలో అమ్మగలిగాం. అందులో బెలానో, గ్రాండ్ విటారా వాహనాలకు దాదాపు రూ.60 వేల వరకు ఆక్సిసిరీస్ ఉచితంగా అదిస్తున్నాం. వాహనాలు బుక్ చేసుకున్న వారికి ఈ ఆక్సిసిరీస్ అందిస్తాం.

**- సాయిచరణ్, ఆదర్శ నెక్సా**